అక్రమ నిర్మాణాల కూల్చివేత

అమీన్‌పూర్, మే 30 : అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 947 శెట్టికుంట ఎఫ్‌టీఎల్, బఫర్ స్థలాల్లోని అక్రమ నిర్మాణాలను శుక్రవారం రెవెన్యూ అధికారులు జేసీబీలతో నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విలేకరుల సమావేశం లో మాట్లాడారు. ప్రభుత్వ స్థలాల్లో గాని నాలా, చెరువు ఎఫ్‌టీఎల్, బఫల్ జోన్లలో గాని అక్రమంగా నిర్మాణాలు చేపడితే సహించేది లేదని కబ్జా దారులను హెచ్చరించారు. శెట్టికుంట బఫర్, ఎఫ్‌టీఎల్ స్థలాలలో నిర్మిస్తున్న కట్టడాలను 10 వరకు గుర్తించి నిర్మాణాలను గుర్తించి నిర్మాణ పనులను అపాలని సంభందిత వ్యక్తులకు సమాచారం అందించినప్పటికీ నిర్మాణ పనులను కొనసాగిస్తుండంతో జిల్లా కలెక్టర్ అదేశానుసారంతో పోలీసు భద్రతతో కట్టడాలను నేల మట్టం చేశామని తెలిపారు. ప్రభుత్వ స్థలాలను నిరంతరం నిఘా ఏర్పాటు చేసి కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ స్థలాల్లో బడాబాబులు, ప్రజాప్రతినిధుల అండదండలతో అక్రమ నిర్మాణాలు చేపడతామని గానీ పెద్దలు అండగా ఉన్నారని అనుకుంటే పొరపాటేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కబ్జాదారుల వెనక ఎంత పెద్ద వ్యక్తులు ఉన్నా అక్రమదారుల పని పట్టడం ఖాయమని హెచ్చరించారు. అమీన్‌పూర్ పరిధిలోని

అమీన్‌పూర్ శెట్టికుంటలో కూల్చివేసిన నిర్మాణాలు

మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేశ్

- పది భవనాలను నేలమట్టం చేసిన అధికారులు

అన్ని ప్రభుత్వ స్థలాల్లోని నిర్మాణాలను పరిశీలిస్తున్నామన్నా రు. మునుముందు ప్రభుత్వ సర్వేనంబర్ 1000, 1112, 994,630, 993,947, 32 లను సైతం వాటి పరిధిని పరిశీలించి అక్రమ కట్టడాలను గుర్తించి పైఅధికారుల దృష్టిలో పెట్టి వారి అనుమతితో కూల్చివేతలకు పూనుకుంటానన్నారు. ఇతర సంభందిత అధికారులు అటువంటి స్థలాలలో పర్మిషన్లు ఇచ్చేముందు పూర్తి స్థాయి పరిశీలన చేయాలని కోరుతానని తెలిపారు. ఇకపై ప్రభుత్వ స్థలాల్లో ఎక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టినా తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే కూల్చివేతలు చేస్తానని తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ రఘునాథ్‌రెడ్డి ఉన్నారు.

బక్రీద్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

పీస్‌కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సీఐ చంద్రశేఖర్‌రెడ్డి

కంగ్టి, మే 30 : బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని కంగ్టి సీఐ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఆవులను అక్రమంగా తరిలిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఐ వెంట కంగ్టి ఎస్సై దుర్గారెడ్డి, ఆయాగ్రామాలకు చెందిన పెద్దలు పాల్గొన్నారు.

హత్నూరలో..

హత్నూర, మే 30 : శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని జిన్నారం సీఐ నయీముద్దీన్ తెలిపారు. శుక్రవారం హత్నూర పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్‌ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే సూచనలు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎస్సై శ్రీధర్‌రెడ్డి, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ వల్లూరు క్రాంతి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, మే 30 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జూన్ 2న ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. అధికారులు సమన్వయంతో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

రాజీవ్ యువవికాసం రుణ పత్రాలు సిద్ధం చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల వేగం పెంచాలని, రాజీవ్ యువవికాసం రుణాల మంజూరు పత్రాలు సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డీఆర్వో పద్మజారాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగులు మనోధైర్యంతో ఉండాలి

సంగారెడ్డి కలెక్టరేట్, మే 30 : దివ్యాంగులు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమా లు అమలు చేస్తున్నదని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో దివ్యాంగుల ఆర్కెస్ట్రా బృందానికి కలెక్టర్ రూ.1.16 లక్షల ఆర్థికసాయం కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలత చెందకుండా దివ్యాంగులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి లలితా కుమారి, అధికారి సతీశ్, దివ్యాంగులు పాల్గొన్నారు.

మాకు భూములు ఇవ్వాల్సిందే..

వాలుతండా వద్ద గిరిజనుల ఆందోళన

వాలుతండావద్ద కాంట్రాక్టర్‌ను అడ్డుకొని ఆవేదన వ్యక్తం చేస్తున్న గిరిజన రైతులు

సిర్గాపూర్, మే 30 : ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుకు సేకరించిన తమ భూములకు, బదులుగా మరో చోట సాగు భూములు ఇస్తామని చెప్పిన పాలకులు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వాసర్ వాలునాయక్ తండా గిరిజనులు డిమాండ్ చేశారు. గురువారం ఇంటిగ్రేటెడ్ స్టేట్ అధికారులు, స్థానిక డిప్యూ టీ తహసీల్దార్ మొగిని, గిర్దావర్ మదన్ స్థానికంగా కేటాయించిన స్థలాన్ని సందర్శించి పరిశీలిస్తుండగా, తండాకు చెందిన రైతులు, గ్రామస్తులు కలిసి అడ్డుకొని ఆగ్రహం వ్యక్తం వేశారు. ఈ ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుతో అభివృద్ధి చెందుతుందని, గతేడాదిలో ఇక్కడి అసైన్డ్ భూములు 25 ఎకరాలు సర్వే చేసి ఎంపిక చేశారు. ఈ మేరకు 12 మందికి చెందిన ఈ భూముల స్థానంలో మరో చోట సాగు భూములు ఇస్తామని ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఒప్పుకొని, ఇక్కడ మంత్రితో శంకుస్థాపన చేయించారని బాధితులు తెలిపారు. తమకు మరో చోట భూమి చూపించాలని పలుమార్లు కోరినా, పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. తమ వద్ద నుంచి తీసుకుంటున్న భూమికి, బదులుగా మరో చోట సాగు భూమి ఇవ్వాల్సిందేనని బాధిత రైతులు పట్టుబట్టారు. దీంతో ఇక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. సిర్గాపూర్ పోలీసులు స్థలానికి చేరుకొని బందోబస్తు నిర్వహించారు. ఈ విషయమై ఖేడ్ ఎమ్మెల్యే సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి వాలుతండాకు సందర్శించి గిరిజనులతో సమస్యపై ప్రస్తావించారు. మీరు ఇచ్చిన మాట ప్రకారంగా తమకు కొత్త చోట సాగు భూమని ఇవ్వాలని ఆవేదనతో తెలిపారు. అయితే విషయాన్ని ఎమ్మెల్యేతో మాట్లాడి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హమీ ఇవ్వడంతో గిరిజన రైతులు తమ శాంతించారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సదస్సులో మాట్లాడుతున్న దిగ్గి డీడీఎస్-కేవీకే కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్

జహీరాబాద్, మే 30 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపేడుతున్న సంక్షేమ పథకాలను వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ ప్రోగ్రామ్ జిల్లా నోడల్ అధికారి, జహీరాబాద్ మండలం దిగ్గి డీడీఎస్-కేవీకే కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం డీడీఎస్-కేవీకే ఆధ్వర్యంలో న్యాల్‌కల్ మండలంలోని గంగ్వార్, మెటల్‌కుంట, మామిడ్గి గ్రామాల్లో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం మరింత అభివృద్ధి చెందాలనే వికసిత్ @ 2047 లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన, చిరుధాన్యాల మిషన్, ఎఫ్‌పీవోల అభివృద్ధి, డ్రోన్ సాంకేతికత, సహజ వ్యవసాయం తదితర పథకాలతో వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అనంతరం డీడీఎస్-కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ సాయిప్రియాంక, డాక్టర్ స్నేహలత, డాక్టర్ రమేశ్, డాక్టర్ శైలజ, డాక్టర్ హేమలత సేంద్రీయ, ప్రకృతి, మట్టి పరీక్షలు, సాంకేతిక పంటల సాగు, చిరుధాన్యాల సాగు, విత్తన ప్రముఖ్యత, కంపోస్టింగ్ ఉపయోగాలు, పూలు, పండ్ల సాగు, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ మోడల్స్, పశుపోషణ, పాల ఉత్పత్తి, పుష్కలమైన మేత, పోషణ, ఆహారభద్రత ఉత్పత్తుల పెంపుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అవినాశ్ వర్మ, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో కాంగ్రెస్ విఫలం

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

చౌటకూర్, మే 30 : యాసంగి సీజన్ ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందని అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన ప్రణాళిక అంటూ ఏమి లేకపోవడం సిగ్గుచేటన్నారు. వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు ధాన్యం తడిసి మద్దపుతున్నప్పటికీ, అధికార యంత్రాంగంలో చలనం లేకపోవడం విచారకరమన్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడటం లేదన్నారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తూ మొసలి కన్నీరు కారుస్తుందని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వానికి కనీసం పట్టింపు లేకపోవడం విస్మయం కలిగిస్తుందన్నారు. రైతుల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు ఆకాల వర్షానికి ధాన్యం తడిసి కనీసం రైతులను పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద నుంచి సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులు, గోదాములోకి చేర్చేందుకు అవసరమైన రవాణాకు లారీలు అందుబాటులో లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఒక్కో కేంద్రంలో క్వింటాళ్ల కొద్ది ధాన్యం కుప్పలు కుప్పలుగా పడి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్నప్పటికీ, ప్రభుత్వం వద్ద స్పష్టమైన ప్రణాళిక లేదని, ఇంకా కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడికక్కడ ధాన్యం నిల్వలు పేరుకుపోయాయని వెంటనే కొనుగోళ్లలో వేగం పెంచి రైతుల కష్టాలు తీర్చాలని డిమాండ్ చేశారు.

లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి

కాజిపల్లిలోని టీఐడీసీ పరిశ్రమ ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న కార్మిక నాయకులు

జిన్నారం, మే 30 : జిన్నారం మండలం కాజిపల్లి పారిశ్రామిక వాడలో సీఐటీయూ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం కార్మికులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా స్థానిక టీఐడీసీ పరిశ్రమ ఎదుట సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల సీఐటీయూ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద కార్మిక సంఘం సీఐటీయూ అని సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు.

గుమ్మడిదలలో..

గుమ్మడిదల, మే 30 : సీఐటీయూ ఆవిర్భవ దినోత్సవ స్ఫూర్తితో కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్‌కోడులను రద్దు చేయడానికి దేశవ్యాప్తంగా పోరాటాలు చేస్తామని సీఐటీయూ నియోజకవర్గ నాయకుడు కే.రాజయ్య డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు పారిశ్రామికవాడలోని న్యూలాండ్ పరిశ్రమ వద్ద ఆవిర్భవ దినోత్సవంలో జెండా ఆవిష్కరించారు. నాయకులు వీరభద్రం, జే. శ్రీనివాస్, సుధాకర్‌గౌడ్, టీ. శ్రీరాములు, ప్రభాకర్‌రావు, సుదర్శన్‌కుమార్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బొంతపల్లిలో గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

గుమ్మడిదల, మే 30 : నేటి నుంచి మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లిలో గ్రామదేవతల విగ్రహప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామఆలయాల కమిటీ అధ్యక్షుడు కావలి శంకర్‌యాదవ్ తెలిపారు. శనివారం నుంచి సోమవారం వరకు మూడు రోజుల పాటు గ్రామదేవతలైన ఎల్లమ్మ, పోచమ్మ, చిత్తారమ్మ, నాగదేవతల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

నిలిచిపోయిన రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని ఆదేశాలు

అధ్వాన్నంగా మారిన రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, మే 30 : జహీరాబాద్ పట్టణం నుంచి భరత్‌నగర్, అల్లోల్ బైపాస్ గుండా వెళ్లే రోడ్డు మార్గంలో నిర్మిస్తున్న బ్రిడ్జి, రోడ్డు పనుల పట్ల ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్య ధోరణిపై జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'చినుకు పడితే తిప్పలే ' అనే వార్త ప్రచురితమైంది. ఈ రోడ్డు మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలు, వాహనచోదకులు ప్రమాదాలకు గురివుతున్న విషయాన్ని స్థానిక పట్టణ బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు స్థానిక పట్టణ బీఆర్ఎస్ నాయకులతో కలిసి అల్లోల్ బైపాస్ సమీపంలోని బ్రిడ్జితో పాటు గుంతలు పడిన రోడ్డు మార్గాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ఈ రోడ్డు మా ర్గంలోని వాగు మీదుగా జహీరాబాద్, ఝరాసంగం మండలాల్లోని అల్లోల్, పోట్‌పల్లి, భరత్‌నగర్, అల్లాన ఫ్యాక్టరీ, ఎల్గోయి గ్రామాలతో పాటు బీదర్-హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో బ్రిడ్జి, రోడ్డు నిర్మాణానికి రూ. 80 లక్షలు మం జూరు చేయించామని చెప్పారు. అసం పూర్తిగా మిగిలిన బ్రిడ్జి, రోడ్డు పనుల పట్ల సంబంధిత అధికారుల తీరుపై మండిపడ్డారు. ఈ రోడ్డు మార్గంలో గుం తలు పడిన చోట్ల తక్షణమే మరమ్మతుల చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంటనే బీఆర్ఎస్ పట్టణ నాయకు లు గుండప్ప, నామరవికిరణ్, యాకుబ్, మోహీ జోద్దీన్, మీథున్‌రాజ్, శివప్ప, పురుషోత్తం రెడ్డి, నరేశ్‌రెడ్డి, సందీప్, ఫయాజ్, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, తదితరులు ఉన్నారు.

ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీ

విత్తనాల శ్యాంపిళ్లు సేకరిస్తున్న వ్యవసాయాధికారి లావణ్య

జహీరాబాద్, మే 30 : జహీరాబాద్ పట్టణంలోని విత్తనాలు ఎరువుల విక్రయ దుకాణాన్ని శుక్రవారం మండల వ్యవసాయాధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని గ్రోమోర్ ఎరువులు, విత్తనాల దుకాణాన్ని మండల వ్యవసాయాధికారిని లావణ్య ఎమ్మార్పీకే ఎరువులు, విత్తనాలు, మందులను విక్రయించాలన్నారు. ఎరువుల దుకాణంలో విక్రయిస్తున్న ఎరువులు, క్రిమిసంహారక మందులకు సంబంధించిన స్టాక్ రికార్డులు, నిల్వలను పరిశీలించారు. ఎరువులు, విత్తనాలు తీసుకునే రైతులకు తప్పని సరిగ్గా రసీదులను ఇవ్వాలన్నారు. ఎరువులను, క్రిమిసంహారక మందులను అధిక ధరలకు అమ్మితే కఠినే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణంలో విక్రయిస్తున్న మొక్కజొన్న విత్తనాలను శ్యాంపిల్ సేకరించి హైదరాబాద్ పట్టణంలోని రాజేందర్‌నగర్‌లోని ల్యాబ్‌కు పరీక్ష నిమిత్తం పంపుతున్నట్లు పేర్కొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

కరపత్రాలను ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

సదాశివపేట, మే 30 : మండల పరిధిలోని నిజాంపూర్(కే) పాఠశాలలో శుక్రవారం ముందస్తు బడిబాట నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా రహదారి నిర్మిస్తున్న తల్లిదండ్రులకు ఎంఈవో శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాల ఫొటోలతో ముద్రించిన కరపత్రాలను ప్రదర్శించారు. గ్రామంలో బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంఈవో శంకర్ తల్లిదండ్రులను కోరారు.

గోరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

పుల్కల్, మే 30 : గోరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలంటూ సంగారెడ్డి జిల్లా భజరంగ్ దళ్ సంయోజక్ ప్రభుగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. తాడ్దాన్‌పల్లి టోల్ ప్లాజా వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై నిఘా ఏర్పాటు చేయాలని ఎస్సైకి అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. జోగిపేట ప్రఖండ సంయోజక్ శ్రీకాంత్, ప్రఖండ సంయోజక్ మనోహర్ గౌడ్, మండల గోరక్ష సంయోజక్ చంద్రశేఖర్, విశ్వహిందూ పరిషత్ పుల్కల్ మండలాధ్యక్షుడు సంతోశ్ కుమార్, రాజు, దత్తు, భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

విత్తనాలు సద్వినియోగించుకోవాలి

పీచెర్యాగడిలో జనుము విత్తనాలు అందజేస్తున్న ఏవో , ఏఈవోలు

మాచిరెడ్డిపల్లిలో జనుము విత్తనాలు అందజేస్తున్న ఏవో, ఏఈవోలు

కోహీర్, మే 30 : సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలను రైతులందరూ వినియోగించుకోవాలని ఏవో నవీన్ కుమార్ కోరారు. శుక్రవారం మండలంలోని పీచెర్యాగడి, మాచిరెడ్డిపల్లి గ్రామాల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార కేంద్రాల్లో జనుము విత్తనాలను 50 శాతం సబ్సిడీపై పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న రైతు జేఏసీ నాయకులు

గుమ్మడిదల, మే 30 : డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా రైతు జేఏసీ నాయకులు రిలే నిరాహారదీక్షలను చేస్తున్నారు. శుక్రవారం మండలంలోని నల్లవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ గ్రామశివారులో ఏర్పాటు కాబోతున్న డంపింగ్‌యార్డు(ఎంఎస్ డబ్ల్యూ)ను వెంటనే రద్దు చేసి ఇక్కడి గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 115వ రోజులుగా దీక్షలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమన్నారు. ప్యారానగర్ డంపింగ్‌యార్డును ఉపసంహరించుకునేవాలని డిమాండ్ చేశారు. నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అను ఫర్నిచర్‌లో అగ్ని ప్రమాదం

మంటలను ఆర్పుతున్న ఫైర్ బృందాలు

పటాన్‌చెరు రూరల్, మే 30 : అను ఫర్నిచర్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పటాన్‌చెరు మండలం పాటి గ్రామ పరిధిలోని అను ఫర్నిచర్ పరిశ్రమలో ఫర్నిచర్ తయారు చేస్తారు. శుక్రవారం మధ్నాహ్నం సమయంలో వెల్డింగ్ పనులు చేస్తుండగా గ్రౌండ్ ఫ్లోర్‌లో నిప్పు అంటుకున్నది. నిప్పు విస్తరించి ఫస్ట్ ఫ్లోర్‌కు, అనంతరం సెకండ్ ఫ్లోర్‌కు మంటలు వ్యాపించాయి. చూస్తుండగానే మంటలు తీవ్రస్థాయిలో పరిశ్రమలో వ్యాపించాయి. లోపల నుంచి పొగలు వెళ్లలేని స్థితిలో గోడలు అడ్డుగా ఉండటంతో మంటల తీవ్రతతో పొగలు బయటకు వచ్చాయి. ఈ మేరకు పటాన్‌చెరు ఫైర్ స్టేషన్‌నుంచి మంటలను ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. పరిశ్రమలో ఫైర్ సేఫ్టీ లేకపోవడంతో పాటు లోపలి నుంచి గాలి వెళ్లేందుకు ఎగ్జిట్ పాయింట్లు లేక పోవడంతో ప్రమాదం విస్తరించింది. ఫైర్ సిబ్బంది మంటలను అర్పడంతో సమీపంలోని పరిశ్రమలు ఊపిరి పీల్చుకున్నాయి. జిల్లా ఫైర్ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ మ్యానుఫ్యాక్షరింగ్ యూనిట్‌లో ఫైర్ ఫైటింగ్ వ్యవస్థ లేకపోవడంతో మంటలు వ్యాపించాయని ప్రాథమికంగా తేలిందన్నారు. మంటలు చెలరేగడంపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించి రిపోర్టు ఇస్తామన్నారు. అస్తినష్టంపై యాజమాన్యం వివరణ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. పటాన్‌చెరు సీఐ స్వామిగౌడ్, సిబ్బంది పర్యావేక్షించారు.

అక్రమంగా నల్ల మట్టి తరలింపు

జంగంపేట సమీపంలో నల్ల మట్టిని తరలిస్తున్న టిప్పర్

జిన్నారం, మే 30 : మండల పరిధిలోని జంగంపేట సమీపంలోని ఇటుక బట్టీలకు టిప్పర్లతో పెద్ద ఎత్తున నల్ల మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం యథేచ్ఛగా ఇష్టానుసారంగా అక్రమంగా అడ్డు అదుపు లేకుండా మట్టిని తరలిస్తున్నారని మండిపడుతున్నారు. యథేచ్ఛగా భారీ లోడ్లతో టిప్పర్లు నడుస్తుండడంతో రోడ్డంతా ధ్వంసం అవ్వడమే కాకుండా పెద్దపెద్ద గుంతలు ఏర్పడుతున్నాయని వాపోతున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రోడ్డు ను బాగు చేయాలని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ముగిసిన సమ్మర్ క్యాంప్..

సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న నిర్వాహకులు

రామచంద్రాపురం, మే 30 : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో ఉన్న బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్‌లో తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగు వారాలుగా జరుగుతున్న సమ్మర్ క్యాంపు శుక్రవారం సాయంత్రం ముగిసింది. సమ్మర్ క్యాంప్‌లో సుమారుగా వంద మంది ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వివిధ అంశాల్లో నిర్వాహకులు, టీచర్లు శిక్షణ ఇచ్చారు. వివిధ గేటెడ్ కమ్యూనిటీలకు చెందిన 50 మందికిపైగా విద్యార్థులు వలంటీర్‌లుగా పనిచేశారు. సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలో భాగంగా శిక్షణ తీసుకున్న విద్యార్థులకు ఏడీపీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విజయ, నిర్వాహకులు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా టీనా అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్‌లను నిర్వహిస్తు వారికి వివిధ రంగాల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద